24న హుండీ లెక్కింపు

వేములవాడ టౌన్, జనవరి 19: వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు ఈనెల 24న నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ వెల్లడించారు. ఇందుకు గానూ ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై ఉదయం 8 గంటలకు నిర్వహించే ఈ హుండీ లెక్కింపు లో సిబ్బంది విధిగా హాజరవ్వాలన్నారు.

నాగారం చెరువు పరిశీలన

రుద్రంగి, జనవరి 19: ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు రుద్రంగిలోని నాగారం చెరువును ఇరిగేషన్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. మరమ్మతులు చేపడుతామని స్థానిక రైతులకు తెలిపారు. నాగారం చెరువు తూం లీక్ అవుతుందని రైతులు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

క్రీడాకారులకు సన్మానం

ఇల్లంతకుంట, జనవరి 19: రేపాకకు చెందిన వాలీబాల్ క్రీడాకారులు ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో వారిని ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కిశోర్, నాయకులు కాథ మల్లేశం, ఆయిని రమేశ్ ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. బెజ్జంకి తిరుపతి, S/o మల్లయ్య, తిప్పాపురం గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 2-98/1, మరియు దీని యొక్క ఖాళీస్థలం కలిపి మొత్తం దీని విస్తీర్ణం: 303.33 చ॥గ॥, తిప్పాపురం గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికీ అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-01-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

CHANGE OF NAME

★Gandi Srinu, S/o. Rajalingam H.No. 11-53/3, Rudrangi Village & Mandal, Rajanna Sircilla Dist. T.S changed my Name as Gandi Srinivas S/o Gandi Rajalingam.
NTK-317633

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- యాంటీ డ్రగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో చిత్రలేఖనం పోటీలు

తెలంగాణ చౌక్, జనవరి 19: విద్యార్థులు మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లను ప్రోత్సహించేవారికి దూరంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శుక్రవారం యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల, వికాస్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన చిత్రలేఖనం పోటీలకు ట్రైనీ ఎస్పీ రాహుల్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. రాబోయే రోజుల్లో మాదకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులేనని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి సారించి నిషేధిత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

కోనరావుపేట మోడల్ స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తున్న ఎస్ఐ దువ్వాల ఆంజనేయులు

పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండలాల వారీగా ఎంపిక చేసి జిల్లా స్థాయిలో బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ డీఈవో రమేశ్‌కుమార్, టౌన్ సీఐ రఘుపతి, ఎస్ఐ రాజు, పాఠశాల యాజమన్యం ఉన్నారు.

దురలవాటు.. చెడు వైపు నడిపిస్తుంది: డీఎస్పీ

వేములవాడ, జనవరి 19: దురలవాటు చెడు మార్గం వైపు నడిపించి జీవితంలో అన్ని కోల్పోయేలా చేస్తోందని వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి పేర్కొన్నారు. పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను నిరోధించే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ విద్యార్థులతో మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవడం మంచి ది కాదని సూచించారు. ఎక్కడైనా వాటి వినియోగం ఉన్న, చెడు అలవాటుకు ఎవరైనా దగ్గరవుతున్న తమకు సమాచారం అందిస్తే వివరాలు గోప్యంగా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న, సీఐ కరుణాకర్ ఉన్నారు.

ముస్తాబాద్/కోనరావుపేట/సిరిసిల్ల రూరల్, జనవరి 19: యాంటి డ్రగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోనరావుపేటలోని మోడల్ స్కూల్, తంగళ్లపల్లిలోని శుభోదయ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటి వినియోగంపై కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి, ప్రదర్శించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ముస్తాబాద్‌లో ఎస్ఐ శేఖర్‌రెడ్డి, మోడల్‌స్కూల్‌లో ఎస్ఐ దువ్వాల ఆంజనేయులు, ప్రిన్సిపాల్ కంకణాల సాగర్, శుభోదయలో కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌ను అడ్డుకున్న రైతులు

కోనరావుపేట, జనవరి 19: మామిడిపల్లిలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను శుక్రవారం రైతులు అడ్డుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులు, ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక క్వారీని అధికారులు ఏర్పాటు చేశారు. ఈక్రమంలో రైతులు ఇసుక తీస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో అధికారులు ఇసుక క్వారీని ఏర్పాటు చేయడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు, బావుల్లో నీరు లేక ఎండిపోతాయని వాపోయారు. దీంతో యాసంగిలో వేసిన పంటలకు నీరు అందకుండా పోతుందన్నారు. అంతేకాకుండా క్వారీ ఏర్పాటు చేయడంతో గతంలో వరద నీరు ఉధృతంగా వచ్చి సుమారు 250 ఎకరాలకు పైగా పంట పొలాల్లో ఇసుక మేటలు వేసిందన్నారు. దీంతో తీవ్రనష్టం వాటిల్లిందని వాపోయారు.

గండిలచ్చపేటలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

సిరిసిల్ల రూరల్, జనవరి19: క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నేత కోడి అంతయ్య పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటలో శుక్రవారం వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని టాస్ వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం సరదాగా బ్యాటింగ్ చేసి అలరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, బల్లెపు సిద్ధన్న, ఆత్మకూరి చంటియాదవ్, సాయిరావు, దేవుని రమేశ్, శంకర్, జలంధర్, శ్రీశైలం, కిషన్, ప్రశాంత్, అజయ్, భిక్షపతి, మోహన్, తదితరులు ఉన్నారు.

ఎస్ఐల బాధ్యతల స్వీకరణ

సిరిసిల్ల రూరల్/చందుర్తి/వీర్నపల్లి, జనవరి19: తంగళ్లపల్లి ఎస్ఐగా ప్రశాంత్‌రెడ్డి, చందుర్తి మండల ఎస్ఐగా వెంకటేశ్వర్లు, వీర్నపల్లి మండల ఎస్ఐగా రమేశ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు తంగళ్లపల్లిలో ఎస్ఐగా పని చేసిన వెంకటేశ్వర్లు చందుర్తి ఎస్ఐగా, చందుర్తిలో ఇంతకు ముందు ఎస్ఐగా విధులు నిర్వహించిన అశోక్ రుద్రంగికి, వీర్నపల్లిలో ఎస్ఐగా విధులు నిర్వర్తించిన నవత సిరిసిల్ల స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లారు. వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న రమేశ్‌కుమార్‌ను ఉన్నతాధికారులు వీర్నపల్లికి బదిలీ చేశారు. పోలీస్ సిబ్బంది, పలువురు నేతలు ఎస్ఐలకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

వేములవాడ, జనవరి19: బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా మూడోసారి నియామకమైన ప్రతాపరామకృష్ణను వేములవాడలోని భీమేశ్వరగార్డెన్‌లో శుక్రవారం నాయకులు ఘనంగా సన్మానించారు. రామకృష్ణ నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ స్వామి, బీజేపీ పట్టణాధ్యక్షుడు, కౌన్సిలర్ సంతోష్‌బాబు, నాయకులు ఉన్నారు.

ఎగువ మానేర్‌లోకి నీటిని విడుదల చేయాలి

ముస్తాబాద్, జనవరి 19: గంభీరావుపేట, ముస్తాబాద్ మండలాల రైతులకు సాగునీరు అందించే ఎగువ మానేర్ ప్రాజెక్ట్‌లోకి మల్లన్న సాగర్ నీటిని విడుదల చేసి రైతులు వేసిన పంటలను కాపాడాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. శుక్రవారం వేములవాడలో విప్‌ను కలిసి రైతుల పరిస్థితి వివరించారు. నీటి పారుదల శాఖ మంత్రికి రెండు మండలాల రైతుల పరిస్థితి విన్నవించి మానేర్ ప్రాజెక్ట్‌లోకి నీటి విడుదలకు కృషి చేయాలని విన్నవించారు. ఇక్కడ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులు భయం వీడి.. ఫిర్యాదు చేయాలి

- ఫోన్ కాల్‌తో ఫిర్యాదు స్వీకరణ
- బాధితులు ఠాణాకు రానవసరం లేదు
- ఎస్పీ అఖిల్ మహాజన్

ఎల్లారెడ్డిపేట, జనవరి 19: బాలికలు, విద్యార్థినులు తమకు ఇబ్బంది కలిగించేలా తాకినా, ఇబ్బంది పెట్టినా భయం వీడి ఫోన్ ద్వారా షీ టీం బృందానికి నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని ఎస్పీ అఖిల్ మహాజన్ విద్యార్థులకు సూచించారు. ఠాణాకు రానవసరం లేదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు షీ టీం అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఎవరి వల్లనైనా సమస్య వచ్చినప్పుడు షీ టీంకు గానీ, తల్లిదండ్రులకు గానీ భయపడకుండా చెప్పాలన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, వాట్సాప్‌లో అకౌంట్ ఉన్న వారు అనవసరంగా ఫొటోలు, వీడియోలు షేర్ చేయకూడదని సూచించారు. ముందుగా వాటికి దూరంగా ఉండి, భవిష్యత్‌పై దృష్టి పెట్టాలని చెప్పారు. ఇక్కడ ట్రైనీ ఎస్పీ రాహుల్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రమాకాంత్, షీ టీం ఏఎస్ఐ ప్రమీల, హెడ్‌మాస్టర్ హన్మాండ్లు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేటలో విద్యార్థులకు సూచనలిస్తున్న ఎస్పీ

అవసరమైనప్పుడు పోక్సో చట్టాన్ని వినియోగించుకోవాలి

ఇల్లంతకుంట, జనవరి 19: మహిళలు, పిల్లలు అవసరమైనప్పుడు పోక్సో చట్టాన్ని వినియోగించుకోవాలని మహిళా శిశు సంక్షేమ జిల్లా కో-ఆర్డినేటర్ రోజ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గాలిపెల్లి, వల్లంపట్లలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆడపిల్లలను ఎవరైనా ఏడ్పించిన, ఇబ్బందులకు గురి చేసిన పోక్సో చట్టాన్ని ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. బాలల హక్కుల చట్టం జేజేబీ, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 వినియోగించే విధానం, మహిళలు సఖీ సెంటర్ ఉపయోగంపై, నంబర్ 181పై అవగాహన కల్పించామని రోజ పేర్కొన్నారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్ పరమేశ్వర్, మహిళా సాధికారిక కౌన్సిలర్ దేవిక, కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, ప్రధానోపాధ్యాయురాలు పావని, వంశీ ఉన్నారు.

వల్లంపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా మహిళా శిశు సంక్షేమ కో-ఆర్డినేటర్ రోజ

ఫిషరీస్ సొసైటీ జిల్లా కన్వీనర్‌గా దేవయ్య

నియామక పత్రం అందుకుంటున్న దేవయ్య

ముస్తాబాద్, జనవరి 19: జిల్లాలోని మత్స్యకార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ గాడిచర్ల దేవయ్య పేర్కొన్నారు. చిప్పలపల్లికి చెందిన దేవయ్యను ఫిషరీస్ సొసైటీ జిల్లా కన్వీనర్‌గా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ శుక్రవారం నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు పిట్టల రవీందర్, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవం

చందుర్తి, జనవరి 19: రామన్నపేట నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్వతోముఖాభివృద్ధికి సర్పంచులు కీలక పాత్ర వహించారన్నారు. ప్రజా క్షేత్రంలో గత ప్రభుత్వం కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకొని గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచారని సర్పంచులను అభినందించారు. ఇక్కడ జడ్పీటీసీ నాగం కుమార్, ఎంపీపీ బైరగోని లావణ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సర్పంచ్ దమ్మ ఆనంద్ , వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మల్కాపూర్‌లో అమర జవాన్ విగ్రహం

- పబ్బల్ల అనిల్ జ్ఞాపకార్థం కుటుంబసభ్యుల ఏర్పాటు
- ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లి, జనవరి 19: దేశం కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్ పబ్బల్ల అనిల్ స్మృత్యార్థం కుటుంబసభ్యులు బోయినపల్లి మండలం మల్కాపూర్‌లో నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అనిల్ సతీమణి సౌజన్యతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ఆవిష్కరించారు. ఆర్మీలో సీఎఫ్ఎన్ టెక్నీషియన్ అయిన అనిల్ గతేడాది మే 4న జమ్మూకశ్మీర్‌లో ధ్రువ్ హెలీక్యాప్టర్ కూలిన ప్రమాదంలో అమరుడయ్యారు. ఆయనకు భార్యతో పాటు కొడుకులు అయాన్(8), అరవ్ (7) తల్లిదండ్రులు లక్ష్మి, మల్లయ్య ఉన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లావుడ్య శ్రీకాంత్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వన్నెల రమణరెడ్డి, మల్కాపూర్ సర్పంచ్ నరేశ్, ఎంపీటీసీ శ్రీనివాస్ ఉన్నారు.

జవాన్ అనిల్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే సత్యం, ఎస్ఐ శ్రీకాంత్

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ మేళా

రుద్రంగి, జనవరి 19: మండల పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేని గ్రామీణ యువతీ, యువకులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్ధేశిత ఆన్‌లైన్ రుసుముతో మెగా లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని వారికోసం ఇన్సూరెన్స్ ఏర్పాటు, మెగా లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. అసక్తి గల 18 ఏండ్లు నిండిన యువత ఈ నెల 26వ తేదీ సాయంత్రం లోగా పదో తరగతి మెమో, ఆధార్ కార్డుతో పోలీస్ స్టేషన్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు.

సీఎంఆర్ లక్ష్యం చేరకపోతే జరిమానా

- రైస్‌మిల్లర్లకు అదనపు కలెక్టర్ హెచ్చరిక

కలెక్టరేట్, జనవరి 19: పన్నెండు రోజుల్లో సీఎంఆర్ లక్ష్యం చేరకపోతే సంబంధిత రైస్‌మిల్లర్లకు జరిమానా విధిస్తామని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ హెచ్చరించారు. సీఎంఆర్ సరఫరాపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. వానకాలం 2022-23 సీజన్ సీఎంఆర్ 12 రోజుల్లోగా ఇవ్వాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. గడువులోగా సీఎంఆర్ ఇవ్వకపోతే జరిమానా వేస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఎంఆర్ రవాణాలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రైస్ మిల్లులో బియ్యం మర పట్టించడం, తరలింపును పర్యవేక్షించేందుకు ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సమీక్షలో జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం అధ్యక్షుడు చిక్కాల రామారావు

రాజన్న సిరిసిల్ల, జనవరి 19 (నమస్తే తెలంగాణ): వెలమ సంక్షేమ సంఘం అభివృద్ధికి సభ్యులంతా సమష్టి కృషి చేయాలని సెస్ చైర్మన్, వెలమ సంక్షేమ మండలి అధ్యక్షుడు చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం మండలి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొమ్మవరం దేవేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి బొంత వేణుగోపాల్‌రావు, సంయుక్త కార్యదర్శి కడపత్రి అనిల్, కార్యవర్గ సభ్యులు మట్టపెల్లి భూపతిరావు, కలకుంట్ల నాగేశ్వర్‌రావు, చీటి రాఘవేందర్‌రావు, నాయిని పాపారావు, మేచినేని శ్రీనివాసరావు, కడపత్రి సురేందర్‌రావు పాల్గొన్నారు.

లింగంపేటను సందర్శించిన నాబార్డ్ డీజీఎం

సంత స్థలాన్ని పరిశీలించిన అనంతరం సిబ్బందితో డీజీఎం శ్వేత సింగ్

చందుర్తి, జనవరి 19: లింగంపేటను నాబార్డ్ డీజీఎం శ్వేతసింగ్ శుక్రవారం సందర్శించారు. జాతీయ వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ ఆర్థిక సహకారంతో సేవ్ సెల్ఫ్ ఎంప్లాయిడ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ సంతను నిర్మించారు. నిర్మాణ పనులను సర్పంచ్ దప్పుల లక్ష్మి డీజీఎంకు వివరించారు. సంత స్థలంలో నిర్మించిన రెండు షెడ్లను, స్టోర్ రూమ్, టాయిలెట్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం డీజీఎం మాట్లాడారు. గ్రామీణ సంత నిర్మాణానికి నాబార్డ్ నుంచి రూ.15 లక్షలు మంజూరు చేశామన్నారు. సంత వల్ల 50 కుటుంబాలకు ఉపాధి అవకాశాలతో పాటు ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇక్కడ నాబార్డ్ ఏజీఎం మనోహర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, నాబార్డ్ వోఎఫ్ఎఫ్‌డీ కన్సల్టెంట్ విజయ్, సేవ్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ కృష్ణ ఉన్నారు.

కరీంనగర్ డెయిరీ ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, జనవరి 19: మండల కేంద్రానికి చెందిన సింగారం జగన్ రెండు రోజుల క్రితం గుండె పోటుతో మరణించగా కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. జగన్ కరీంనగర్ డెయిరీలో సభ్యుడిగా ఉండడంతో ఆర్థిక సాయం అందజేసినట్లు డెయిరీ సంఘం సభ్యులు చిట్టి కృష్ణారెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

నేడు, రేపు జిల్లాలో స్పెషల్ క్యాంపెయిన్ డే

- కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి

కలెక్టరేట్, జనవరి 19: ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 20,21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ శిబిరాలు నిర్వహిస్తామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. కాగా, సెకండ్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, ఆర్డీవోలు పాల్గొన్నారు.

వికాస్‌రాజ్ నిర్వహించిన వీసీకి హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలి

- జిల్లా వైద్యాధికారి సుమన్‌మోహన్ రావు

ఇల్లంతకుంట, జనవరి 19: ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించి నాణ్యమైన వైద్యమందించాలని జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. దవాఖానలో అన్ని రకాల మందులు ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు శరణ్య, రమేశ్, హోమియోపతి శరణ్య, సీహెచ్‌వో బాలచంద్రం, సూపర్‌వైజర్ జవహర్, నయూం, లలితాదేవి ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ సుమన్ మోహన్‌రావు

ఇంటికి వస్తూ.. మృత్యు ఒడికి

- చేపల వేట కోసం వల వేసి వస్తుండగా రోడ్డు ప్రమాదం

ఎల్లారెడ్డిపేట, జనవరి 19: అప్పటి వరకు పిల్లలతో సంతోషంగా గడిపిన తన భర్త రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో చిన్నారులను చూసి డాడెటుపోయిండు బిడ్డా..! అంటూ భార్య రోదించిన తీరు చూపరులను కంట తడి పెట్టించింది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన మత్స్యకారుడు పెం